### ఇస్రో వందో ప్రయోగం

ఇస్రో షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి దాదాపు 2,500 కిలోల బరువున్న నావిక్–2 (ఎన్వీఎస్–02) ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ–ఎఫ్15 రాకెట్ ద్వారా జనవరి 29న విజయవంతంగా ప్రయోగించింది. దీంతో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానుంది. శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం నిర్మించిన తర్వాత ఇస్రో చేపట్టిన వందో ప్రయోగం ఇది. నావిక్–02 ఉపగ్రహం నావిగేషన్ ఉపగ్రహాల సిరీస్‌లో 9వది. నావిక్ సిరీస్‌లో రెండోది. నావిక్ సిరీస్‌లో మొదటిది ఎన్వీఎస్–01 ఉపగ్రహం. దీన్ని జీఎస్ఎల్వీ–ఎఫ్12 రాకెట్ ద్వారా 2023లో ప్రయోగించారు. జీఎస్ఎల్వీ–ఎఫ్15 రాకెట్ జీఎస్ఎల్వీ సిరీస్‌లో 17వ ప్రయోగం. పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన క్రయోజెనిక్ ఇంజిన్‌తో 11వ ప్రయోగం.

nipuna
Every Wednesday Free Supplement
05.
19 ఫిబ్రవరి 2025
పేజీలు 8

# మెరిసే భవిష్యత్తుకు... 25 వృత్తులు

**ప్రస్తుత శ్రామిక శక్తి పరిస్థితులను, కొత్త టెక్నాలజీల ప్రభావాన్ని, ఉద్యోగాల మలుపులను విశ్లేషించే LinkedIn తాజా నివేదికగా.. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉద్యోగాల జాబితాను విడుదల చేసింది.**




1. ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్స్
2. రోబోటిక్స్ టెక్నీషియన్లు
3. క్లోజింగ్ మేనేజర్లు
4. BIM టెక్నీషియన్లు
5. సస్టెయినబిలిటీ మేనేజర్లు
6. బిహేవియరల్ థెరపిస్టులు
7. ట్రావెల్ స్పెషలిస్టులు
8. మెకానికల్ ఇంజినీర్లు
9. ఫుడ్ అండ్ బేవరేజ్ మేనేజర్స్
10. ఇన్‌ఫ్లూయెన్సర్ మార్కెటింగ్ స్పెషలిస్టులు
11. స్కూల్ కౌన్సెలర్లు
12. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ స్పెషలిస్టులు
13. పవర్ సిస్టమ్ ఇంజినీర్లు
14. కేఫ్ మేనేజర్లు
15. క్రియేటివ్ స్ట్రాటజిస్టులు
16. గ్రోత్ మేనేజర్లు/కన్సల్టెంట్లు
17. డెవలప్‌మెంట్ ఆఫీసర్లు
18. ట్రేడ్ మార్కెటింగ్ స్పెషలిస్టులు
19. ఎలక్ట్రికల్ డిజైనర్లు
20. మీడియా బయ్యర్స్
21. రెన్యువల్ స్పెషలిస్టులు
22. ఎక్స్‌పోర్ట్ సేల్స్ మేనేజర్లు
23. టీచర్లు
24. డైరెక్టర్స్ ఆఫ్ పార్ట్‌నర్‌షిప్స్
25. గెస్ట్ రిలేషన్స్ మేనేజర్లు

- గత మూడేళ్ల ఉద్యోగ పరిస్థితుల ఆధారంగా రూపొందించిన ఈ నివేదికలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI), లేఆఫ్‌లు వంటి శక్తిమంతమైన మార్పులు ప్రధానాంశాలుగా ఉంటాయి.
- ఈ ఉద్యోగాలు దేశంలోనే కాదు, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు కూడా అనుగుణంగా ఉంటాయి.
- నేటి సాంకేతిక విప్లవం, వినియోగదారుల అవసరాలు ఉద్యోగ రంగంలో విస్తృత మార్పులకు దారితీశాయి.
- ఏ రంగంలోనైనా సాంకేతికతకు సంబంధించి నైపుణ్యాలు ఉంటే ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.
- ఇప్పుడు భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న 25 ప్రధాన వృత్తుల గురించి తెలుసుకుందాం.

### ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్

- ఈ ఉద్యోగం విమానాల పనితీరును మెరుగుపరచడానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన అభ్యర్థుల కోసం ఉంటుంది.
- ఎయిర్‌లైన్స్, ఏవియేషన్, మిషనరీ తయారీ రంగాల్లో వీరికి మంచి అవకాశాలు ఉంటాయి.

### రోబోటిక్స్ టెక్నీషియన్లు

- రాబోవు ప్రపంచాన్ని రోబోటిక్స్ ప్రభావితం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.
- రోబోటిక్ పరికరాలను తయారు చేయడం, పరీక్షించడం, నిర్వహించడం రోబోటిక్స్ టెక్నీషియన్ల ముఖ్యపనులు. Arduino IDE, IoT, Python వంటి స్కిల్స్ ఇందులో కీలకం.

### క్లోజింగ్ మేనేజర్లు

- రియల్ ఎస్టేట్ రంగంలో క్రయవిక్రయాలను సమర్థవంతంగా నిర్వహించడానికి క్లోజింగ్ మేనేజర్ల పాత్ర కీలకం.
- ప్రాజెక్టు విజిట్స్, కస్టమర్లతో చర్చలు, ఒప్పందాలు పూర్తి చేయడం వీరి బాధ్యత.

### BIM టెక్నీషియన్లు

- బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (BIM) టెక్నీషియన్లు సివిల్ ఇంజినీరింగ్ రంగంలో డిజిటల్ మోడల్స్ సృష్టిస్తారు. నిర్మాణ ప్రాజెక్టుల ప్రతిరూపాలు సృష్టించడానికి స్పెషలైజ్డ్ సాఫ్ట్‌వేర్‌ని ఉపయోగిస్తారు.

### సస్టెయినబిలిటీ మేనేజర్లు

- పర్యావరణంపై సంస్థ ప్రభావాన్ని తగ్గించి, స్థిరత్వాన్ని పెంపొందించేందుకు వీరి పాత్ర ముఖ్యమైనది, కీలకమైనది. డేటా విశ్లేషణలో నైపుణ్యం అవసరం.

### బిహేవియరల్ థెరపిస్టులు

- వివిధ ప్రవర్తనల సమస్యలున్న వారికి చికిత్సను అందించడం, జీవితాన్ని మెరుగుపరచడం వీరి బాధ్యత.

### ట్రావెల్ స్పెషలిస్టులు

- ప్రయాణానికి సంబంధించి ఏర్పాట్లు, షెడ్యూల్స్, బస నిర్వహణలో నైపుణ్యం ఉన్నవారు.

### మెకానికల్ ఇంజినీర్లు

- ఎలక్ట్రిక్ జనరేటర్లు, వాహనాలు, ఇతర మెకానికల్ పరికరాలను డిజైన్ చేయడం, పరీక్షించడం వీరి పని.

### ఫుడ్ అండ్ బేవరేజ్ మేనేజర్స్

- హోటల్స్, రెస్టారెంట్స్ డెయిలీ ఆపరేషన్స్ చూడటంలో వీరి పాత్ర ఉంది.
- మెనూ డెవలప్‌మెంట్ నుంచి స్టాఫ్ మేనేజ్‌మెంట్ వరకు ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తారు.

### ఇన్‌ఫ్లూయెన్సర్ మార్కెటింగ్ స్పెషలిస్టులు

- సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ద్వారా బ్రాండ్స్ కు ప్రమోషన్ చేసే స్ట్రాటజీలు రూపొందిస్తారు.

### స్కూల్ కౌన్సెలర్లు

- విద్యార్థులకు విద్య, వ్యక్తిగత, వృత్తి మార్గదర్శనం అందించడంతో పాటు వారి సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతారు.

### ఏఐ స్పెషలిస్టులు

- AI మోడల్స్, అల్గారిథమ్స్ అభివృద్ధి చేసి సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో వీరు సహాయపడతారు.

### పవర్ సిస్టమ్ ఇంజినీర్లు

- విద్యుత్ శక్తి వ్యవస్థల రూపకల్పన, నిర్వహణ, శక్తి సరఫరా మౌలిక వసతుల అభివృద్ధి వీరి బాధ్యత. విద్యుత్ రంగంలో ఉన్నత నైపుణ్యాలు అవసరం.

### కెఫె మేనేజర్లు

- కేఫ్‌లో రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, స్టాఫ్ నిర్వహణ, కస్టమర్ సేవ, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ వీరి పనిలో భాగంగా ఉంటుంది.

### క్రియేటివ్ స్ట్రాటజిస్టులు

- బ్రాండ్ల ప్రమోషన్ కోసం మార్కెటింగ్ ప్రణాళికలను రూపొందించడం, వినూత్నమైన ఆలోచనలు అమలు చేయడం వీరి పని.

### గ్రోత్ మేనేజర్లు/కన్సల్టెంట్లు

- సంస్థలు వేగంగా అభివృద్ధి చెందడానికి, కొత్త వ్యాపార మోడళ్లను ప్రోత్సహించడానికి, పనితీరును మెరుగుపరచడంలో వీరి సహాయం ఉంటుంది.

### డెవలప్‌మెంట్ ఆఫీసర్లు

- సంస్థలకు నిధులు సమీకరించడం, డోనర్స్‌తో సంబంధాలు ఏర్పరచడం, గ్రాంట్ రాయడంలో నైపుణ్యం అవసరం.

### ట్రేడ్ మార్కెటింగ్ స్పెషలిస్టులు

- చిన్ననాటి వ్యాపారాలు, రిటైల్ మార్కెట్లలో ఉత్పత్తి అమ్మకాల పెరుగుదల కోసం మార్కెటింగ్ వ్యూహాలను అమలు చేస్తారు.

### ఎలక్ట్రికల్ డిజైనర్లు

- నిర్మాణం, తయారీ ప్రాజెక్టుల కోసం విద్యుత్ వ్యవస్థల రూపకల్పనలో నైపుణ్యం కలిగిన వ్యక్తులు.

### మీడియా బయ్యర్స్

- ప్రకటనల కోసం తగిన మీడియా ఛానళ్లను గుర్తించడం, కొనుగోలు ప్రణాళికలు రూపొందించడం, ప్రచారాలు విజయవంతం చేయడం వీరి బాధ్యత.

### రెన్యువల్ స్పెషలిస్టులు

- క్లయింట్ కాంట్రాక్టుల రెన్యువల్ ప్రక్రియను నిర్వహించడం, కస్టమర్ రిటెన్షన్ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారు.

### ఎక్స్‌పోర్ట్ సేల్స్ మేనేజర్లు

- అంతర్జాతీయ మార్కెట్లలో అమ్మకాల కార్యాచరణను పర్యవేక్షించడంతో పాటు ఎగుమతుల కోసం చట్టబద్ధ నియమాలను అనుసరిస్తారు.

### టీచర్లు

- విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు వారి వ్యక్తిగత, విద్యా అభివృద్ధికి సహాయం చేయడం ప్రధాన బాధ్యత.

### డైరెక్టర్స్ ఆఫ్ పార్ట్‌నర్‌షిప్స్

- సంస్థలకు వ్యూహాత్మక భాగస్వామ్యాలు, కూటములను అభివృద్ధి చేసి, వ్యాపార విస్తరణలో తోడ్పాటును అందిస్తారు.

### గెస్ట్ రిలేషన్స్ మేనేజర్లు

- తమ సంస్థలో కస్టమర్ల అనుభవాన్ని మెరుగుపరచడం, వారి ఫిర్యాదులను పరిష్కరించడం, సేవల నాణ్యత పర్యవేక్షించడం వీరి బాధ్యత.

### ఉద్యోగాల రంగంలో కొత్త మార్గాలు

- ఈ జాబితాలోని వృత్తులు ప్రధానంగా యువతకు కొత్త అవకాశాలను అందించేవి.
- సాంకేతికత, ఆవిష్కరణ, సమర్థతతో కూడిన నైపుణ్యాలున్న ప్రతి ఒక్కరికి ఈ రంగాలు ఉత్తమమైన కెరీర్ అవకాశం కల్పిస్తాయి.
- LinkedIn నివేదిక భారతీయ యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీకి ఎదురొడ్డి నిలబడగల నైపుణ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది.
- నేటి ఉద్యోగ మార్కెట్‌లో మార్పులు వేగంగా జరుగుతున్నాయి. సాంకేతికత, డిజిటలైజేషన్, మారుతున్న వ్యాపార అవసరాలు కొత్తకొత్త వృత్తులను, ఉద్యోగావకాశాలను తెస్తున్నాయి.
- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సస్టయినబిలిటీ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో ఉద్యోగావకాశాలు విపరీతంగా పెరుగుతున్నాయి.
- అంతేకాదు నేటి ప్రపంచంలో మనుగడ సాధించాలంటే కేవలం సాధారణ విద్య ఒక్కటే సరిపోదు.
- ఉద్యోగులు వారి నైపుణ్యాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలి, కొత్త టెక్నాలజీని నేర్చుకుంటూ ఉండాలి.
- డిజిటల్ పరిజ్ఞానం పెంపొందించుకోవడం చాలా ముఖ్యం.
- ఒకప్పుడు లేనటువంటి బీఐఎం టెక్నీషియన్, రెన్యువల్ స్పెషలిస్ట్, డైరెక్టర్ ఆఫ్ పార్ట్‌నర్‌షిప్స్, ఎక్స్‌పోర్ట్ మేనేజర్ వంటి వృత్తులు ఇప్పుడు అధికంగా పెరుగుతుండటం చూస్తున్నాం.
- ప్రస్తుతం టాప్ 25 వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉద్యోగాలను పరిశీలించినప్పుడు భవిష్యత్తులో ఉద్యోగ భద్రత కలిగిన వృత్తుల కోసం నేటి నుంచే సన్నద్ధం అవ్వాలి అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.
- ఆన్‌లైన్ కోర్సులు, సర్టిఫికేషన్స్, ఇంటర్న్‌షిప్స్‌తో కొత్త స్కిల్స్‌ను నేర్చుకోవడం వల్ల ఉద్యోగాన్ని సాధించడానికి ఎంతో తోడ్పడతాయి.
- భారతదేశం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంలో కేవలం రొటీన్ ఉద్యోగాలకే పరిమితం కాకుండా, కొత్త అవకాశాలను అన్వేషించాలి.
- సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ కొత్త వృత్తులు విస్తృతంగా అభివృద్ధి చెందుతాయి.
- ఎవరైతే ముందుగా ఈ మార్పులను అర్థం చేసుకొని, తగిన స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకుంటారో వారు భవిష్యత్తులో విజయవంతమైన కెరీర్‌ను ఏర్పరచుకొంటారు.

### అభ్యర్థులకు సూచన

- ఈ మార్పుల వెనుక ఉన్న ధోరణులను గుర్తించి, సంబంధిత సర్టిఫికేషన్లు, శిక్షణలు పొందడం ద్వారా మీ కెరీర్‌కు మరింత వేగం అందించవచ్చు.

అవసరాల వేంకట సాయిఈశ్వర్